



ఉసూరుమని ఇంటికొచ్చాడు బుచ్చిబాబు. తిరగడంవలన వళ్ళంతా చెమటలు పట్టేసాయి. మనసంతా చికాగ్గా వుంది. దాన్తోపాటు ఇంటి చుట్టూ వాతావరణం కూడా అలాగే వుంది బుచ్చిబాబూ వాళ్ళు వుంటున్నది నాలుగిళ్ళ వాకిలి. నాలుగిళ్ళ వాకిలి అంటే పెద్ద విశాలమైన ఇల్లు, వాకిలీ కావు ఇంటి వాళ్ళు ఇంటి అద్దెలకోసం నాలుగిళ్ళుగా కట్టిన ఇరుకులుస్థలం. ఆమాత్రం ఈమాత్రం సంపాదించుకున్నవాడెవడైనా ఆ ఇంటి నాలుగ్గదుల్నీ ఒక ఇల్లుగానె వాడుకుంటాడు ఆ ఇళ్ళల్లో నాలుగో గది బుచ్చిబాబూ వాళ్ళది.

—రేకు తలుపుతీసి లోనికిఅడుగు పెట్టాడు బుచ్చిబాబు ఆ ఇంటి మొదటి గదిలో, భర్త పోయినా వయసుపోని ఓ మధ్య వయసు ఆమె ఆమె వయసొచ్చిన కూతురు వుంటున్నారు. వాళ్ళకి బొంకుల్దిబ్బ జంక్షనులో కిళ్ళీ కొట్టు వుంది. ఆవిడ గయ్యాళి తనానికి పెట్టింది పేరు ఇప్పుడు ఆ కయ్యంలోనే వుంది ఆవిడ

రెండో గదిలో వుంటున్న కాలేజీ కుర్రాడు. క్రితంరోజు సాయంత్రం ఇంట్లో ఎవ్వరూ లేనప్పుడు, వాళ్ళమ్మాయి జడపట్టుకునిలాగేట్ట, ఆ కాలేజీ కుర్రాణ్ని బండబూతులతో వుతికి ఆరవేస్తోందావిడ అది చూడ్డానికి. ఇంటా బైటా జనం ఎవరికితోచిన మాటలు వాళ్ళంటున్నారు. కాలేజి కుర్రాణ్ణి తెగ తిడుతున్నారు ఆ కుర్రాడు పాపం తల వంచేసుకుని దీనంగా నిలబడిపోయాడు

—అడ్డంగా నిలబడి వున్నవాళ్ళు బుచ్చిబాబుని చూసి దారిచ్చేరు

ఇంటోకెళ్ళి ఇంటి మధ్యనున్న నులక మంచం పట్టీమీద ఒడ్డుకి, కూర్చున్నాడు. తల్లి లోని వంటగదిలో వున్నట్టుంది. చెల్లి ఎక్కడుందో కనబడ్డంలేదు. బైట తగవు వింటున్నాడు

"ఈ సారి వూరుకుంటున్నాను.... నీకు అప్ప పెళ్లెళ్ళలేద్రా.... ఇలాటి పని ఎప్పుడైనా సేసావంటే ఏకీలు కాకీలు తీయించేస్తాను... జాగ్రత్త.... ఆ(...." ఆఖరు సారిగా వార్నింగిచ్చి వెళ్ళిపోయిందావిడ ఆవిడ వెళ్ళిపోయి ఐదునిమిషాలు కాలేదు. మూడో గదిలో వుంటున్నవాళ్ళ తగువు

"నువ్వు సంపాదించిన్దంతా ఆ దిక్కుమాలిన నంజ ఎదాన పోస్తే.... నేం ఏటికే దెట్టా.... నేనూ.... నా పిల్లలూ నష్టేల్లో తంలవాల...." ఏడుపు.

"నేను కష్టపడుతున్నాను సంపాదిత్తన్నాను... నా ఇష్టం.... తాగుతాను.... తాగుతాన్ ....ఒకత్తిని కాదు.... ముగ్గుర్ని వుంచుకుంటాను.... వుంచుకుంటాన్.... నా ఇష్టం... నా ఇష్టమే .... ఎవడడుగుతాడు ఇష్టవుంటే వుండు ...లేకపోతే ఫో.... నా కిష్టమొచ్చినట్టుగా చేసుకుంటాను.... లక్ష్మీ ముండ.... నువ్వెవత్తివే....సన్నదగడనికి.... తోలు తీసిస్తాను .. పీక పిసికేస్తాను...." పెళ్ళాన్ని జుత్తు పట్టుకుని ఈడ్చి దభీ దభీ మని గుద్దిన గుద్దులు వినబడుతున్నాయి.

—ఇలాంటివి అలవాటయిపోయాయి బుచ్చిబాబుకి.

ఇంట్లో దిగిన కొత్తలో బాధగా భయంగా వుండేవి ఇలాంటి దృశ్యాలు రాన్రానూ అలవాటయిపోయాయి. ఇల్లు ఖాళీ చేసేయాలంటే ఇంత కంటే తక్కువ అద్దెకి ఈ పట్టణంలో ఎక్కడా ఇల్లు దొరకదు. ఇంతకంటే ఎక్కువ ఇంటద్దె కట్టాలంటే తమకు స్తోమత లేదు

"ఎంత సేపయిందిరా నువ్వొచ్చి...." తల్లి లోన్నించొస్తూ అడిగింది

"ఇప్పుడే.... ఇప్పుడే...." గాభరాగా చెప్పాడు బుచ్చిబాబు.

"వెళ్ళిన పనేమైందిరా" ఇత్తడి గ్లాసుతో కాఫీని అందిస్తూ అన్నది తల్లి

"వాళ్ళ మావయ్యకు హటాత్తుగా ఒంట్లో బాగులేకపోతే .... కాకినాడ వెళ్ళాట్టవాడు"

**తన సీటు కెదురుగా ఓ మార్వాడీ అమ్మాయి కూచుంది ప్లాస్టర్ అఫ్ పేరిస్‌తో చేసిన బొమ్మలా వుంది. అంతచక్కటి కళ్ళు ఆ కళ్ళకు ఎంతో నేర్పరితనంగా తీర్చిదిద్దిన కాటుక. సంపెంగ మొగ్గలా ముక్కు, నూపువ్వులా ముడుచుకున్న పెదిమలు. అద్దంలో చూసుకుంది.........**


ఆ గొంతులో నీరసం. నిస్పృహ అలసట అన్నీ స్పష్టంగా కనబడుతున్నాయి

అవ్వేవీ్మ తల్లి పసికట్టేసింది

"ఇప్పుడేగదా.... మరెవరి దగ్గరైనా ప్రయత్నించలేక పోయావా...." ఆవిడ మంచానికి పక్కగా నేలమీద కూర్చుంటూ కొడుకువేపు చూస్తూ బెంగగా అన్నది.

"ఏవరిస్తారూ.... ఎవరి దగ్గర కెళ్ళినా .. పాతబాకీ అడుగుతారేమోనని భయం.... అంతకీ... కొంతమందిని అడిగేను.... లాభం లేకపోయింది. ఇరవై రూపాయలు.... కాదు ఐదురూపాయలు అడిగాను. లేవట.... లేవు.... ఇంతకీ మనోజులు బాగులేవమ్మ.... వాళ్ళ ననేం లాభం...." కాఫీ గ్లాసు తల్లి చేతికిచ్చి. షర్టు విప్పి గోడమేకుకు పెట్టి కూర్చున్నాడు.

"చెల్లేదీ...." అని అడిగాడు



"వెళ్లి....దాని స్నేహితురాలింటికెళ్ళింది" ఆ మాటలు తడబడుతు. నేలమీదకు చూపులు దించుకుని అందావిడ

మళ్ళీ ఆవిడే అనుకుంది.

"ఎన్ని కష్టాలొచ్చినాయిగా భగవంతుడా" ఆ మాటలతోపాటు ఆవిడకి గతమంతా ఒక సారి కళ్ళముందు తిరిగింది.

అకస్మాత్తుగా తన భర్త జ్ఞాపకాని కొచ్చాడావిడకి విశాఖపట్నం ఏదో పనిమీద వెళ్ళి సిటీ బస్సు యాక్సిడెంటులో ఆయన గనక చనిపోకుండావుంటే తమ బతుకిలా వుండేది కాదు బతుకెంత అధ్వాన్నమై పోయింది?

తన భర్త పిల్లలమీద ఎన్ని ఆశలు పెట్టుకున్నాడు. ఆయన చనిపోయినప్పుడు బుచ్చిబాబుకి పదేళ్లు. కళ్యాణికి ఆరేళ్ళు. పిల్లలిద్దర్నీ చెరో వేపు కూర్చోపెట్టుకుని బుచ్చిబాబుతో

"ఒరే బుచ్చీ. నువ్వుద్యోగం చేసి జీతం తెస్తావు కదరా. ఆ జీతం మీ అమ్మకిస్తావా? నాకిస్తావా? మీ ఆవిడకిస్తావా" పెళ్ళామనగానే వాడు సిగ్గుపడి ఆ తర్వాత "నీకే 'ఇస్తానా'న్నా' అనేవాడు గారాభంగా.

ఆయన పొంగిపోయేవాడు.

"చూసావుటే .. నా కొడుకే వీడు పెద్దయితే వీడు నన్నెలా చూసుకుంటాడో తెల్సా? నా బంగారు కొండ...." అల నిటురి. వళ్ళో పడుకోబెట్టుకుని. ఎన్నో కథలు చెప్పి. ఎన్నో కలలు కంటుంటే వాడాయన

అయన పోవడంతో బతుకు బజారున పడింది.

ఇద్దరు పిల్లల్తో తను ఎన్ని కష్టాలుపడింది. అవన్నీ తలపుకి రాగానే ఆవిడ కళ్ళొక్కసారి చెమర్చాయి ఏదో తెలీని దుఃఖం గుండె విండా పేరుకుపోయింది

"అమ్మా...." కళ్యాణి లోనికొచ్చింది. రావడంతోనే వంటింట్లోకి వెళ్ళిపోయింది. తల్లి కూడా లేచి వంటింటోకి వెళ్ళింది

"వేగిరం పొయ్యి రాజేస్తే అన్నయ్యకి అన్నం తిని వెళ్తాడు ఆ బియ్యం ఏరమ్మా" అంటోంది తల్లి

ఇప్పుడేం చెయ్యాలో అర్థం కాలేదు బుచ్చి బాబుకి వెళ్ళాలా? మానాలా? వెళ్ళకపోతే వెళ్ళలేకపోతే—వున్న ఒక్క ఆశా అడుగంటి పోతే... వెళ్ళి మానాలే.... కోమటి కొట్లో పద్దులు రాస్తూ వాడిచ్చే ఏభయి రూపాయల్తో పరిక్కి. ఎంత నరకం దరిద్రమంత నరకంలేదు. పేదరికమంత శాపం లేదు అదృష్ట వంతుడు ఎడారిలో వున్నా ఆ ఇసకే వాడికి బంగారం అవుతుంది. దురదృష్టవంతుడు బంగారు గనుల్లో వున్నా వాడికి బంగారం దక్కదు బొగ్గుముక్కలే దొరుకుతాయి.

బుచ్చిబాబుకి గతమంతా ఒక్కసారి జ్ఞాపకానికొచ్చింది తండ్రి పోవడం లీలగా జ్ఞాపకం వుంది. బాల్యంలోని దరిద్రం బతుకు చివరివరకూ చీకటి నీడలా వెంటాడుతుంది ఈమ బాల్యంలో, తిండికి, బట్టకి, చదువుకీ పడ్డ కష్టాలు .. ఇవి కష్టాలు అవి తెలీని వయసులో అనుభవించిన కష్టాలు. అన్నీ గుర్తుకొచ్చాయి. తండ్రి వున్నప్పుడు అందరితో పాటూ అనుభవించిన ఆనందం, నవ్వీన నవ్వు. గడిపిన సమయాలు, మంచి బట్టలు. తిన్న తిండి.... మంచి ఇల్లు, తండ్రి పోవడంతో అన్నీ పోవడం అన్నిటికీ వాచిపోవడం.... అన్నీ ... అన్నీ మనసులో ముళ్ళులా కదిలి, బాధ పెడుతున్నాయి.

అమ్మ!


ఎంత కష్టపడి తమని పెంచింది, నాన్నున్నప్పుడు వీధి అరుగు మీదకయినా రావడం ఎరగని అమ్మ, ఒకరింట్లో పనిమనిషిగా కుదిరింది తాము తినగా మిగిలిన అన్నాన్ని. ఎవర్నో పిలిచి పెట్టే అమ్మ, పని చేసే వాళ్ళింట్లో మిగిలిన అన్నాన్ని మూటకట్టి, తను తినడం మాని, తనకోసం, తన చెల్లి కోసం తెచ్చి ఆకలితో ఆబగా తాము తింటుంటే చెమ్మగిలిన కళ్ళతో చూసే అమ్మ ఎన్ని సంవత్సరాలు.... ఒకటా రెండా.... పదిహేనేళ్ళు కష్టపడింది అమ్మ

అమ్మ అనుక్షణం పడ్డ యాతనకు ఫలితం తన డిగ్రీ యూనివర్శిటీ వాళ్ళు ఎంతో అభిమానంగా, అందంగా ఇచ్చారు ఏమిటి లాభం సెకండు క్లాసొచ్చింది అయినాలాభం లేదు

"నీకు పలుకుబడి వుండాలి అది లేకపోతే డబ్బుండాలి డబ్బుంటే పలుకుబడి క్షణంలో వస్తుంది అన్నిటికీ డబ్బు ప్రధానం డబ్బు లేకపోతే నువ్వెందుకూ పనికిరావు చిన్నెన్నడూ చూడదు ఎలాగోలాగ డబ్బు సంపాదించగలగాలి. మాయ చేసో.... దగా చేసో లూటీలు చేసో, హత్యలు చేసో ఆత్మాభిమానాన్ని చంపుకునో ఎలాగోలా డబ్బుసంపాదించు అప్పుడు నువ్వు మగాడివి మొనగాడివి ఈ సెకెండు క్లాస్ సర్టిఫికెట్లు పట్టుకెళ్ళి వుద్యోగమడిగితే ఇచ్చేదానికి ఇదేం ప్రభుత్వమనుకున్నావా? సత్రమనుకున్నావా.... మాయల పకీరు గుహనుకున్నావా నువ్వేవడి తాలూకాయైన అయుండాల.... నీవల్ల వాళ్ళకి వుపకారం అంటే నీ చేతిలో కొన్ని ఓట్లుండాలి. అది లేకపోయినా అవసరమొస్తే కుర్రాళ్ళని ఉసిగొలిపి, మెరుపు సమ్మెలు చేయించే సత్తువన్నా వుండాల నీ చేతిలో రౌడీ జనమైనా వుండాల నువ్వూ నీ జనం అధికార పక్షం గురించి ప్రజల్లో చెప్పాల. గౌరవించాల" అంచేత వుద్యోగాలు వుత్తినే రావు, ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజులు ఇవన్నీ దేశంలో నిరుద్యోగ యువతరం ఎంతుందో తెల్సుకోవడానికే తప్ప ఉద్యోగాలిచ్చేదానిక్కాదు. అర్థమైందా"

ఒకాయన ఉద్యోగం ఇప్పిస్తానంటే బుచ్చిబాబు ఆ మధ్య ఆయన ఇంటిచుటూ తిరిగి ఓ మూణ్ణెళ్ళు సేవ చేసాడు. ఆయన ఓ శుభ ముహూర్తాన సింహాచలం మేడదగర సిలబట్టి మరీ పై విధంగా ఉపన్యాసం ఇచ్చాడు అది విని చక్కా వచ్చేశాడు బుచ్చిబాబు ఆ వుద్యోగం ఇప్పిస్తానన్న పెద్దమనిషి వాళ్ళ కులం వాళ్ళకుతప్ప మరెవరికీ ఇప్పించడని లోపాయికారిగా తెల్సింది అందుకని—

ఆవేళ్టినించి బుచ్చిబాబు ఎవర్నీ నమ్మడం మానేసాడు. కలిసొచ్చే రోజుకోసం చూస్తున్నాడు. ఆరోజు వారం రోజులక్రితం వచ్చింది. చాన్నాళ్ళకు, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలో రిజిస్ట్రేషన్ చేయించిన ఏడేళ్ళకు పిలుపొచ్చింది. వుద్యోగమొచ్చినంత సంబరపడిపోయాడు జీవితంలో మొట్ట మొదటిసారి బతుకుమీద ఆశలు పెంచుకుని, గాలిమేడలు కట్టుకున్నాడు. ఈ వారం రోజుల్నుంచీ అప్పు



## ఏం చేస్తావు?

బస్ డ్రయివర్ ఉద్యోగాలకి ఇంటర్వ్యూ జరుగుతోంది

'నడుపుతున్న బస్సు సడెన్‌గా రైలు పట్టాలమీద పాడైపోయి ఎటూ కదలలేని స్థితిలోవుంటే ఏంచేస్తావు" ప్రశ్నించాడు అధికారి.

"మా ఆవిడను పిలుస్తాను సార్"

"ఆవిడకి మెకానిజం తెలుసా?"

"తెలీదండి కానీ ఆవిడకి ఓ పెద్ద ప్రమాదం చూడాలనుందండి".

—పి వెంకటరమణ (విజయనగరం)





టీచర్

"మీ భవిష్యత్ కార్యక్రమం ఏమిటి? ఏమవుదామని? డాక్టరా? యాక్టరా?" అడిగింది రోజీ లిల్లీని.

"కాదు టీచర్ నవుదామని వుంది" అంది లిల్లీ.

"అదేం?"

"అవును. అపుడో రాజకుమారుడ్ని ప్రేమించి పెళ్ళి చేసుకోవచ్చు" చెప్పింది లిల్లీ

–లత (వికారాబాద్)

కోసం ప్రయత్నిస్తూనే వున్నాడు ఎక్కడా దొరకలేదు ఆఖరికి తనతో హైస్కూల్లో చదువుకున్న స్నేహితుడొకడు ఇస్తానన్నాడు. ఆశగా పొద్దున్నేలేచి వెళ్ళాడు వాళ్ళ మావయ్యకు ఒంట్లో బాగులేకపోతే కాకినాడ పోయాడని విని సగం ఆశ చచ్చిపోయింది.

ఇప్పుడెలా?

వైజాగులో పదకొండుగంటలకుఇంటర్వ్యూ తొమ్మిదిగంటల బస్సులో వెళ్ళకపోతేఅందదు తొమ్మిది గంటలకు నాన్-స్టాప్ బస్సుంది. వెళ్ళొచ్చు ఉదయంనుంచి తెల్సిన వాళ్ళందరి దగ్గరా అడిగాడు ఇరవై నుంచి ప్రారంభించి. బస్సుటికెట్ నాలుగు రూపాయలవరకూ అడిగాడు.

లేవు

లేవు.. లేవు.. వుంటేనేనీ వ్వనా. ఇప్పుడే ఇచ్చేసాన్ సారీ సారీ లేవులేవు.

"నువెళ్ళి బియ్యం అప్పుతెచ్చావు కాబట్టి సరిపోయింది. లేకపోతే బిడ్డకు ఆకల్తో వెళ్ళును ..." పొయ్యిముందు కూచుని పైట చెంగుతో కళ్ళనొకసారి తుడుచుకుంటూ అన్నాది బుచ్చిబాబు తల్లి

"అమ్మా" ఆలోచన్లోంచి బైటకొచ్చి తల్లిని పిల్చాడు బుచ్చిబాబు

వంట గదిలోంచి గబగబాలేచి గదిలో కొచ్చిందావిడ.

"నీ దగ్గరేవైనా చిల్లర డబ్బులున్నాయా. కనీసం బస్సు ఛార్జీకుంటేచాలు వైజాగులో మిగతాబాధ ఎలాగైనా పడతాను అక్కడకు ఇన్ టైమ్‌లో వెళ్ళిపోతే యూనివర్సిటీలో ఓ స్నేహితుడున్నాడు. వాడిదగ్గరకెళ్ళి అవసరం అని అడిగితే ఇస్తాడు కాదనడు చూడు.... టిక్కట్టు డబ్బులుంటే చూడు" అన్నాడు.

"నీకు తెలియని డబ్బులు నా దగ్గరెక్కడివి? అయినా వున్నాయేమో చూస్తానుండు...." ఆవిడ లోనకెళ్ళింది. వంటగదిలో పోపుల డబ్బా. దేవుడి పటం దగ్గర. దక్షిణహుండీ అన్నీ వెతికి రెండ్రూపాయలు పట్టుకొచ్చింది.

"ఈ రెండ్రూపాయలే వున్నాయి నాబాబూ.. మరి చిల్లి గవ్వకూడా లేదు" ఆ చిల్లర డబ్బుల్ని చేతికిచ్చిందామె బుచ్చిబాబు కళ్ళలో కనబడని మెరుపు ఊపిరి పోసుకుని బతుకుతున్న ఆశ

"చెల్లినడుగు దాన్దగ్గర ఏమైనా వున్నాయేమో...." అని గాభరాగా తనే. చెల్లీ.... చెల్లీ ...కళ్యాణీ" అని పిలిచాడు పరిగెత్తుకుని వచ్చింది కళ్యాణి

"ఏమమ్మా! నీ దగ్గరేవైనా చిల్లరడబ్బు లేవైనా వున్నాయా....ఉంటే చూడు. మళ్ళీ వైజాగునుంచి రాగానే ఇచ్చేస్తాను పిన్నాకెళ్ళాగాని ..."

"లేవన్నయ్య ... లేనట్టున్నాయన్నయ్యా!" అన్నది బుర్ర గోక్కుంటూ.

"వెళ్ళి చూసిరాగూడదూ" అన్నాడు బుచ్చిబాబు అన్నయ్య ముఖంలోని భావాన్ని కనిపెట్టి. మరి మాట్లాడకుండా వెళ్ళి. పాత సినిమా వార పత్రికలు, గాజులు పెట్టుకునే డబ్బా. రిబ్బన్లు తిలకం. కాటుక. గుండీలు అవీ పెట్టుకునే బిస్కెట్టుడబ్బా అన్నీ వెతికి రెండురూపాయలు పోగుచేసుకొచ్చి అన్నయ్య చేతిలో పెట్టింది.

బుచ్చిబాబు ముఖంలో ఒకసారి ఆనందం తొంగిచూసింది. ఏదో కనిపించని శక్తి అతన్లో ప్రవేశించినట్టయింది.

"చాలు .. చాలమ్మా ... మొత్తం నాలుగు రూపాయలు చాలు .. బస్సు టిక్కెట్‌కి సరిపోతాయి నీ చేత్తో ఇచ్చావు ఈ ఉద్యోగం గనకవస్తే నీకు పట్టుచీర తెస్తాను" అని చెల్లెల్ని పొగిడి; లేచి ముఖం. కాళ్ళు కడుక్కుని; గబగబా చారూ అన్నం తినేసి; ఇంటర్వ్యూకని ముందే తీసిపెట్టుకున్న డిగ్రీ సర్టిఫికెట్లు. టెస్ట్ మెటీరియల్స్ మిగతావన్నీ జాగ్రత్తగా పట్టుకుని బస్టాండుకి గబగబా పరుగెత్తాడు బుచ్చిబాబు

అదే సమయంలో తల్లి దేవుడి పటం ముందు నిలబడి "ఈసారైనా మమ్మల్ని కరుణించవా" అని చేతులు జోడించింది

–పావుతక్కువ తొమ్మిదైంది

గబగబా నడుస్తున్నాడు బుచ్చిబాబు గురిజాడవారిల్లు. మహారాజా కాలేజీ మీదుగా గంట స్థంభానికి ఐదునిముషాల్లో చేరుకున్నాడు.

తొమ్మిది గంటల నాన్‌స్టాప్ వెళ్ళిపోయిందాండి...."

"ఇంకా వెళినట్టులేదే...." అని కిళ్ళీబడ్డీ ఆసామీ చెప్పగా బస్టాండు వేపు పడిచాడు. వెన్‌లక్ పార్కు జంక్షనులో బస్సు వస్తూ కనబడింది. చెయ్యి చాపి ఆపమన్నాడు బస్సాగింది.

"ఎక్కడికి....' కండక్టరు అడిగాడు.

"వైజాగు...." గబగబా ఎక్కేడాడు బస్సు. జనం ఎక్కువమంది లేరు కిటికీ పక్క సీట్లో కూచుంటూ చుట్టూ చూసాడు. తన సీటు కెదురుగా ఓ మార్వాడీ అమ్మాయి కూచుంది. ప్లాస్టర్ ఆఫ్ పేరిస్‌తో చేసిన బొమ్మలా వుంది అంతచక్కటి కళ్ళు ఆ కళ్ళకు ఎంతో నేర్పరితనంగా తీర్చిదిద్దినా



A.C.B. ART COURSES

LEARN DRAWING & PAINTING BY POST

Easy Efficient Home study courses in cartooning Amatuer and commercial Art in English or Kannada by Post.

Send Rs. 2-00 by M.O. or enclosing postal stamps for our illustrated prospectus. No P.O. accepted.

ACHARYA CHITRAKALA BHAVAN

GANDHINAGAR, BANGALORE-560009

కాటుక, సంపెంగ మొగ్గలా ముక్కు. నూపువ్వులా ముడుచుకున్న పెదిమలు. అద్దంలో తనను తాను చూసుకుంటున్న సూర్యుడిలా. ఎర్రగా బొట్టు....

నీలం రంగు చీరలో ఆ అమ్మాయి సముద్రంలాగా. ఆకాశంలాగా వుంది. సౌంద ర్యానికి నిదర్శనం చెప్పి చుక్క పెట్టి ముగించి నట్లుగా ముక్కు మీద ముత్యం ముక్కు పుడక.

ఆ అమ్మాయి వేపు చూసాడు. బాగుంది. బస్సులో తనకు వూసుపోతుంది బస్సు. కలెక్టరు ఆఫీసు దగ్గరకు వచ్చింది ఈలోపుగా ఆ అమ్మాయి బుచ్చిబాబు వైపు మూడుసార్లు చూడడంతో. అతని వళ్ళు గిలిగింతలు పెట్టి నట్టుగా అయింది

ఆ అమ్మాయనిఅలా చూడడంతో బతుకులో కమ్మని వాసనలు ఉప్పెనలా వచ్చి మీదపడి నట్టనిపించింది. అదృష్టం బాగుండి ... ఈ వుద్యోగం కనక తనకు వస్తే....

వస్తే ...

ఈ మాగ్వాడీపిల్లలాంటి పెళ్ళాం అమూల్ ఎడ్వర్టైజ్‌మెంట్లో చూపించే పిల్లల్లాంటి అంద మైన పిల్లలు అంచక్కని ఇల్లు... ఆ ఇంటి ముందు చక్కటి లాన్ ఆపక్క పారిజాతం పూలచెట్లు ఎత్తుగా ఎదిగే లిల్లీలు ఓ పక్క గుల్ మెహార్ పూల రంగులమీద పడి ప్రతి ఫలిస్తున్న ఏడు రంగులు....

ఆ వుద్యోగం గనకవస్తే .. హాయిగా.... తను కన్న కలలన్నీ నిజమౌతాయి. అమ్మను సుఖపెడతాడు చెల్లెలుకో మంచి సంబంధం చూసి పెళ్ళి చేస్తాడు. తనకి.... సుఖవంతమైన జీవితం.... హాయిగా.... హాయిగా....

బస్సు చింతల వలస దాటుతోంది.

దూరంగా కనబడే మహారాజా భవనంవేపు చూస్తున్నాడు బుచ్చిబాబు

"టికెట్ సార్ ...." కండక్టర్ వచ్చాడు

జేబులో డబ్బుల్ని జాగ్రత్తగా తీసి అతని చేతిలో పోసి "మీకు చిల్లర అవసరం కదా.... అందుకని తెచ్చాను ..." అని నవ్వేడు బుచ్చి బాబు

జోగ్గా చెప్పిన ఆ మాటలకు కండక్టర్ నవ్వ లేదు బుచ్చిబాబు వేపు చూడకుండా చిల్లర లెక్కపెట్టు కుంటున్నాడు

దూరంగా పచ్చగా కనబడే పొలాల వేపు తాటిచెట్ల వేపు చూస్తున్నాడు బుచ్చిబాబు

"ఇంకో అర్ధరూపాయి ఇవ్వండి...." తనను కాదనుకున్నాడు. మళీ అడిగాక అయో మయంగా కండక్టరు వేపు చూసాడు.

"మిమ్మల్నే .. అర్ధరూపాయిఇవ్వండి ..."

బుచ్చిబాబు మాట్లాడలేదు


ఇష్టపడి కొనుక్కున్న ఖరీదైన గాజు వస్తువు నేలమీదపడిపోతే ఎలా అయిపోతామో అలాగ ఐపోయాడు చెమటలు పట్టేసాయి

"ఎందుకు...." గొంతులోంచి ఆ మాట ఎలా వచ్చిందో తెలీదు.

"ఇంకా.... మీకు.... తెలీవా . మొన్నట్నించీ ఫాస్టు పేసింజర్ రేటు నాలుగున్నరకి పెంచారు మీకు తెలీలేదా...." ఆ మాట చెప్పి చెయ్యి ముందుకి సాచాడు కండక్టరు.

"అర్ధ రూపాయిలేదు...." ఎలా అన్నాడో తెలీదు ఆ మాట అంటున్నప్పుడు బుచ్చిబాబుకి బస్సులోంచి గెంతెద్దామని పించేంది. ఆలాగే గుండె ఆగిపోతే బాగుణ్ణని పించింది.

"అయితే ... దిగిపొండి.... హోల్డాన్.. ." అని అరిచాడు కండక్టరు. బస్సాగింది.







## బైము ది

"మీ అబ్బాయి ఇంట్లోంచి పారి పోయాట్టగా...." అన్నాడు సుబ్బారావు సుబ్రహ్మణ్యంతో

"అవునండీ.... పదోక్లాసు తప్పాడు. పేపరో కూడా వేయించాం ఇంతవరకూ ఇంకా ఏమీ తెలియలేదు" చెపాడు సుబ్రహ్మణ్యం

ఇంతలో సుబ్రహ్మణ్యం కొడుకు సూరి ఇద్దరికీ టీ తెచ్చాడు

"బాబూ .నువ్వేంచదువుతున్నావు?" అడిగాడు సుబ్బారావు

"నాకింకా రెండేళ్ళు బైముందిలెండి, పారిపోడానికి" అనేసి తుర్రుమన్నాడు సూరి.

—అరుణారుణ్ (హైద్రాబాద్)

బస్సులో అందరూ వెనక్కి తిరిగి జాలిగా చూసారు.

"టికెట్ చార్జీ తెల్సుకోకండా ఎవరెక్కు తున్నారు మిమ్మల్ని....' కండక్టరు ఇంకేదో అనబోతున్నాడు గబగబా తప్పించుకుని దిగి పోయాడు. సిగ్గేసింది బస్సులోంచి ఎవకో కుతూహలంగా చూస్తున్నారు

అదృష్టం బాగుండి. ఈ వుద్యోగం గనక తనకువస్తే. మార్వాడీ పిల్లలాంటి పెళ్ళాం. అమూల్ ఎడ్వర్టైజ్‌మెంటో చూపించే పిల్ల ల్లాంటి అందమైన పిల్లలు. అంచక్కని ఇల్లు ఆ ఇంటిముందు చక్కటి లాన్ ఆ పక్క పారిజాతం పూలచెట్లు ఎత్తుగా ఎదిగే లిల్లీలు. ఓ పక్క గుల్ మెహార్ పూలరంగులమీద పడి ప్రతిఫలిస్తున్న ఏడు రంగులు

అమ్మను సుఖపెడతాడు చెల్లెలుకో మంచి సంబంధం చూసి పెళ్ళి చేస్తాడు. తను.... హాయిగా.... హాయిగా....

క్షణం క్రితం తన ఆలోచనలు గుర్తు కొచ్చాయి ఎక్కడున్నాడో తెలీలేదు బస్సు తన మీద నుంచే వెళిపోతున్నటుగా అనిపిం చింది. ఒక్కసారి బుచ్చిబాబుకి ఏడుపొచ్చింది.

❋